# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ

పత్రికా ప్రకటన

**20 ఆగస్టు 2022**

**గుజరాత్ కల్లోలాల బిల్కిస్ బానో కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయడాన్ని ఖండించండి!**

## రాజ్య కాషాయీకరణను వ్యతిరేకించండి!

గుజరాత్ కల్లోలాలలో బిల్కిస్ బానో కేసు సందర్భంగా మరోసారి రాజ్య యంత్రాంగ దుర్వినియోగాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ ఖండిస్తున్నది. పౌరుల మౌలిక హక్కుల ఉల్లంఘనకు దారి తీస్తూ వ్యాపిస్తున్న రాజ్య యంత్రాంగ కాషాయీకరణకు వ్యతిరేకంగా గొంతెత్తవలసిందిగా దేశంలో యావత్తు ప్రజాస్వామికవాదులు, ప్రగతిశీల వ్యక్తులు, దేశభక్తులు, ప్రజలకు పిలుపునిస్తున్నది.

2002 నాటి గుజరాత్ క్రూర కల్లోలాల సమయం నాటి బిల్కిస్ బానో కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం 2022 ఆగస్టు 15వ తేదీన విడుదల చేసింది. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బిల్కిస్ బానోపై లైంగిక అత్యాచారం చేసారు. ఆమె కళ్ల ముందే ఆమె మూడేళ్ల కూతురుని హత్య చేసారు. ఆమె కుటుంబంలో మరో 14 మందిని హత్య చేసారు. ఇందులో ఆరుగురి శవాలు కూడా దొరకలేదు. న్యాయం కోరుతూ బిల్కిస్ బానో కోర్టును ఆశ్రయించింది. 2008లో సీబీఐ ప్రత్యేక కోర్టు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. క్షమాభిక్ష కోసం ముద్దాయిలు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకోగా ఈ పిటిషన్‌లపై విచారణ జరపమని కోర్టు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఒక కమిటీ వేసి దాని సిఫార్సుల ప్రకారం ముద్దాయిలకు రెమిషన్ ఇచ్చింది.

బిల్కిస్ బానో ఈ నిర్ణయంపై ఇచ్చిన ప్రకటనలో పేర్కొన్న మాదిరిగానే దేశంలో అల్పసంఖ్యాకులు, పీడిత ప్రజలు, జాతులు, సెక్షన్‌ల పరిస్థితి ఉన్నది. 'ఈ ముద్దాయిల విడుదల నా శాంతిని నాశనం చేసింది. న్యాయంపై నాకు విశ్వాసం పోయింది'. ఈ ముద్దాయిలు ఆర్ఎస్ఎస్-వీహెచ్‌పీ-భజరంగ్ దళ్ సభ్యులు తప్ప మరొకరు కాదు. మోదీ-షా ముఠా ఈ హిందుత్వ సంస్థలలో భాగం కనుక వారిని విడుదల చేయాలని అనుకున్నారు. ముద్దాయిలలో ఒకడైన రమేష్ చందన, 'గుజరాత్ సీఐడీ విచారిస్తున్నంత కాలం విచారణ సజావుగా సాగింది' అన్నాడు. ప్రభుత్వం న్యాయవ్యవస్థను ఏ విధంగా తిమ్మిని బొమ్మి చేస్తుందో, గుజరాత్ నమూనాగా ఉన్న బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు భాజపా పాలనలో ఫాసిస్టు పద్ధతులు ఎలా సాగుతున్నాయో ఈ ప్రకటన స్పష్టంగా తెలియజేస్తుంది.

ఈ కల్లోలాలపై స్టింగ్ ఆపరేషన్ చేసి 'గుజరాత్ ఫైల్స్' పుస్తకం రచించిన రాణా అయూబ్‌ను న్యాయవ్యవస్థ ద్వారా మనీ లాండరింగ్ కేసు పెట్టి వేధిస్తున్నారు. కల్లోలాలలో బాధితులయిన ముస్లిం అల్పసంఖ్యాక ప్రజల పక్షం వహించిన గుజరాత్ పోలీసు అధికారులు శ్రీకుమార్, భట్‌లను, సామాజిక కార్యకర్త తీస్తా సీతల్‌వాడ్‌ను జాఫ్రి కేసులో తీర్పు వెలువడిన రోజునే మరోసారి అరెస్టు చేసారు. కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా అరెస్టయిన ఐఏఎస్ అధికారి పూజా సింఘాల్‌తో కలిసి దిగిన ఫోటోను నెట్‌లో పెట్టినందుకు ముంబయికి చెందిన సినీ నిర్మాత అవినాష్ దాస్‌ను అరెస్టు చేసి కేసు పెట్టారు. తమ పాలన పట్ల ఎటువంటి నిరసననైనా తుడిచివేసి, రానున్న సాధారణ ఎన్నికలలో తిరిగి దేశ అధికార పగ్గాలు చేపట్టేందుకు నరేంద్ర మోదీ-అమిత్ షా ముఠా రాజ్య యంత్రాంగాన్ని దుర్వినియోగపరుస్తున్నదని దీనిని బట్టి స్పష్టమవుతుంది.

ఈ పరిణామాలు సమస్త రంగాలలోనూ కాషాయీకరణ వ్యాపిస్తున్నదన్న నగ్న సత్యాన్ని తెలియజేస్తున్నాయి. ఈ ప్రమాదకరమైన ధోరణిని వ్యతిరేకించి, దేశాన్ని పరిరక్షించేందుకు మరింత కృషి చేయవలసిందిగా కేంద్ర కమిటీ యావత్తు పీడిత ప్రజలకు, జాతులకు, సెక్షన్‌లకు, విప్లవ, ప్రజాస్వామిక, మానవ హక్కుల సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నది.

Abhay

**అభయ్**
**అధికార ప్రతినిధి**
**కేంద్ర కమిటీ**